

నవతెలంగాణ

కరీంనగర్

సోమవారం | అక్టోబర్ 30, 2023 | ...ngana.com

ప్రజలే నా బలం..బలగం



అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తా..

- అవకాశమివ్వండి వేములవాడ ప్రజల రుణం తీర్చుకుంటా..
- ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వస్తున్నాం..
- నవతెలంగాణతో బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ముఖాముఖి

"ప్రజలే నా బలం.. నా బలగం.. నేను అందరివాడిని అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తా.. నిస్వార్థ సేవతో నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తా.. ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల మనసును పదిలంగా భద్రపరచుకుంటా.." అని బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు చెప్పారు. కేసీఆర్, కేటీఆర్ మార్గదర్శకంలో తనను నమ్మి టికెట్ కేటాయించిన సీఎం కేసీఆర్, కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల పోరులో తనదైన శైలిలో ప్రచారంలో దూసుకెళుతూ అభివృద్ధి.. సంక్షేమమే తన అభిమతం అంటూ ప్రజల అభిమానాన్ని, మద్దతును కూడగట్టుకుంటున్న లక్ష్మీనరసింహారావు ప్రజల వెంటనే ఉండి రుణం తీర్చుకుంటానని నవతెలంగాణకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

- నవతెలంగాణ, వేములవాడ

8లో...

త్యాగాలు మావి.. భోగాలు మీవా..?

కాంగ్రెస్, బీజేపీలు ఒక్క విద్యార్థి నాయకుడికి టికెట్ ఇవ్వలేదు : తెలంగాణ ఉద్యమ నేత దరువు ఎల్లన్న

వివరాలు 6లో...



సింగరేణి కార్మికుల సమస్యలను ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్





సివిజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

5లో...

కరీంనగర్ అసెంబ్లీ బరిలో బీఎస్పీ అభ్యర్థిగా రాష్ట్ర కార్యదర్శి ఉరుమల్ల విశ్వం



2లో...

నవతెలంగాణ 2
కరీంనగర్
సోమవారం | అక్టోబర్ 30, 2023 | www.navatelangana.com

కరీంనగర్ అసెంబ్లీ బరిలో బీఎస్పీ అభ్యర్థిగా ఉరుమల్ల విశ్వం

నవతెలంగాణ - కరీంనగర్

బహుజనుల పార్టీగా పేరొందిన బీఎస్పీ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ బరిలో నిలిచేందుకు సన్నాహాలు చేసుకుంటుంది. ఉద్దండులకు కేరాఫ్‌గా మారిన పోరాటాల గడ్డ కరీంనగర్ నుంచి ఇప్పటికే అధికార బిఆర్ఎస్, బీజేపిలు పోటీ పడేందుకు అస్త్రాలు సిద్ధం చేసుకుంటుండగా, కాంగ్రెస్ కూడా నేడోరేపో తనఅభ్యర్థిని ప్రకటించేందుకు సిద్ధమవుతోంది. మొదటి నుంచి హేమాహేమీలు నువ్వానేనా అన్నట్లు తలపడే ఈ సెగ్మెంట్ నుంచి బహుజన్ సమాజ్‌పార్టీ కూడా పోటీ పడేందుకు ఉవ్విళ్ళూరుతుంది. బహుజనవాదం అధికంగా ఉండే ఈ సెగ్మెంట్‌లో అభ్యర్థిని నిలిపి, తన మద్దతుదారులను కూడగట్టే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న స్థానికుడు ఉరుమల్ల విశ్వంను అభ్యర్థిగా ప్రకటిస్తూ, ఇప్పటికే జాబితా విడుదల చేసింది. ఆది నుంచి స్వతంత్ర భావాలు గల ఉరమల్ల ఈ ప్రాంతంలోని బడుగు, బలహీన వర్గాలకు జరిగే అన్యాయాలు, అక్రమాలపై ప్రశ్నిస్తూ, గత కొన్నేళ్ళుగా ప్రజల గొంతుకగా మారాడు. రాష్ట్రంలో మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీన్‌కుమార్ బిఎస్పి పగ్గాలు చేపట్టాక, విశ్వం ఆపార్టీలో చేరి జిల్లాలో బలోపేతం చేసేందుకు క్రుషి చేస్తున్నాడు. ఇతర పార్టీలు ప్రజల పట్ల ఏరుదాటినంక తెప్పతగలేసినట్లు వ్యవహరిస్తున్న తీరును వివరిస్తూనే, బిఎస్పి పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో బడుగు,బలహీన వర్గాలకు కలిగే ప్రయోజనాలు తెలియజెప్పుతున్నాడు. ఐపిఎస్ అధికారిగా జిల్లాలో ఆర్ఎస్ ప్రవీన్ బాధ్యతలు నిర్వర్తించినపుడు, చేపట్టిన పలు ప్రజాసంక్షేమ, చైతన్య కార్యక్రమాలు పేర్కొంటూ, అధికారంలోకి వస్తే సిఎం అయిన తర్వాత చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్రంలో నిర్వహించే అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నాడు.

సామాజిక సేవలో.. ఉరమల్ల విశ్వం...

విధ్యార్థి దశనుండే మానవసేవే మాధవసేవ అని నమ్మి సామాజిక సేవను పరామావధిగా భావిస్తూమహాదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించిఇప్పటికే వేలాది మంది కరీంనగర్ జిల్లాలోనిపేదల్లో వెలుగులు నింపుతున్న విశ్వం బరిలోఉండడం పట్ల మేధావులు, యువతీయువకులు, మహిళలు,అభ్యుదయ వాదులు బహుజన వాదులుహర్షం వ్యక్తం చేస్తున్నారు..కరోనా కష్టకాలంలో కోవిడ్ మొదటి రెండవలాక్ డౌన్ సమయంలోసుమారు 5 వేల మంది ప్రయివేట్ టీచర్లు, వలసకూలీలు, నిరుద్యోగులు, న్యాయవాదులు, కళాకారులు వేలాది పేద కుటుంబాలకు14 రకాల నిత్యావసరవస్తువులను మహాదేవ ట్రస్ట్ తరపునవిశ్వం పంపిణీ చేశారు..ఆపదలో ఉన్న వారికి అన్నదానం రక్తదాన కార్యక్రమాలునిర్వహిస్తున్నారు..విశ్వం చేస్తున్న సమాజ సేవకు ఢిల్లీలో సామాజిక సేవ పురస్కారం కూడా లభించింది..పలు సేవ కార్యక్రమాల ద్వారావిశ్వం తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు..ప్రార్థించే పెదవుల కన్నాసాయం చేసే చేతులు మిన్న అని నమ్మే విశ్వం విశ్వకర్మ.సామాజిక వర్గం నకు చెందిన వ్యక్తి..కరీంనగర్ అసెంబ్లీలోవిశ్వకర్మ సామాజిక వర్గం ఓట్లు30 వేల పై చిలుకు ఉండడంతన సామాజిక వర్గంతో పాటు ఇతర కులాలతో మంచి పరిచయాలు ఉండడంవిశ్వం కు కలిసివచ్చే అంశం..నిరంతరం ప్రజల్లో ఉండడం విశ్వంకు కలిసివచ్చే అంశం..డాక్టర్ ప్రవీణ్ కుమార్‌పార్టీ బ్యానర్లో కరీంనగర్ వేదిక నుండి విశ్వకర్మ సమ్మేళనం, సమ్మేళనం,క్రైస్తవ సమ్మేళనం, ముస్లిం సమ్మేళనం, బహుజన సమ్మేళనం బహుజన ధూమ్ ధామ్ లు నిర్వహించి బడుగు బలహీన బహుజన వర్గాల ప్రజలను చైతన్యం చేసే అనేక కార్యక్రమాలు విశ్వం నిర్వహించారు.

నేడు ఆటో డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-కరీంనగర్ : స్వరాష్ట్రంలో ఆటో డ్రైవర్ల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తూ, నగరంలో ఆటో సంక్షేమ సంఘానికి 8.5 గుంటల స్థలం కేటాయించటాన్ని హర్షిస్తూ ఈనెల 30 సోమవారం ఆటో డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కరీంనగర్‌లో కార్మిక సంక్షేమ సంఘం నగర అధ్యక్ష, కార్యదర్శులు మద్దెల రాజేందర్, బండారి సంపత్ పటేల్ తెలిపారు. భవన నిర్మాణానికి అవసరమైన నిధులు కూడా ఎన్ఎఫ్ నుంచి రూ.30 లక్షలు కేటాయించిన మంత్రి గంగుల కమలాకర్‌కు కృతజ్ఞతలు తెలిపే క్రమంలో ఉదయం 11 గంటలకు నగరంలోని పద్మనగర్ నట్వేషన్ పక్కన గల బైపాస్ రోడ్‌లో సంఘానికి కేటాయించిన స్థలంలో నిర్వహించనున్న కార్యక్రమంలో నగరంలోని ప్రతి ఆటో డ్రైవర్ పాల్గొనాలని చేయాలని పిలుపునిచ్చారు.

ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి పని చెప్పాలి

మేయర్ యాదగిరి సునీల్ రావు



నవతెలంగాణ-కరీంనగర్ : సైలెంట్ బ్రెయిన్‌స్ట్రోక్ ప్రమాదకరంగా పరిణమిస్తోందని, ఈ వ్యాధి బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి పని చెప్పాలని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి, ఎస్ఆర్ఆర్ కళాశాల, ఐఎంఏ సంయుక్తాధ్వర్యంలో ఆదివారం ఎస్సారార్ కళాశాల ఆవరణలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితుల్లో బ్రెయిన్ స్ట్రోక్‌లు, హార్ట్‌స్ట్రోక్‌లు పెరిగాయన్నారు. ఉదయం లేవగానే ఫోన్ వస్తే ఏ చెడు వార్త వినాల్సివస్తుందోనని ఆందోళన కలిగే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మెడికవర్ ఆస్పత్రి యాజమాన్యం సీపీఆర్‌పై వేల మందికి శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఆస్పత్రి న్యూరో ఫిజీషియన్ డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ..బ్రెయిన్ స్ట్రోక్‌తో అవయవాలు శాశ్వతంగా దెబ్బతిని, జ్ఞాపకశక్తి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాంకిరణ్, డాక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ..మెడికవర్ చేపట్టే సీపీఆర్ శిక్షణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలకు ఐఎంఏ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కాగా ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కొండపాక కిరణ్, డాక్టర్ ఉపేందర్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవిమల్లారెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ రోహిణి, హెచ్ఆర్ మేనేజర్ ఈశ్వర్, మార్కెటింగ్ మేనేజర్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలంతా సల్లంగా ఉండాలి తల్లి..

పోతిరెడ్డిపేట్ పోచమ్మ బోనాల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి



నవతెలంగాణ -హుజూరాబాద్ టౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలను సల్లంగా చూడాలంటూ ఎమ్మెల్సీ, నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ మండలం లోని పోతిరెడ్డి పేట్ గ్రామంలోని పోచమ్మ దేవాలయంలో వేడుకున్నారు. ఆదివారం పోచమ్మ బోనాల సందర్భంగా పోతిరెడ్డి పేట గ్రామంలోని దేవాలయంలో పూజలు నిర్వహించారు. పోచమ్మ బోనాల సందర్భంగా వచ్చిన మహిళలు కౌశిక్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ కొత్తగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 3000 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దీంతోపాటు గృహలక్ష్మి పథకం కింద కూడా విడతల వారిగా మూడు లక్షల రూపాయలు కూడా అందిస్తామని అన్నారు. గడిచిన 8 సంవత్సరాలు ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశాడని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి గెలిపిస్తారని, ముఖ్యంగా మహిళలంతా బిఆర్ఎస్ వైపు ఉన్నారని ఆయన అన్నారు. బోనాలకు వచ్చిన మహిళలంతా తమ మద్ధతూ బిఆర్ఎస్ పార్టీకే ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి పేట గ్రామ సర్పంచ్ తాటికొండ పుల్ల చారి, చొల్లేటి కిషన్ రెడ్డి,మంతెన శ్రీనివాస్,కమిటీ సభ్యులు,వివిధ గ్రామాల ప్రజలు

అంబటి జోజిరెడ్డి మేనిఫెస్టో విడుదల

నవతెలంగాణ - భగత్‌నగర్

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉత్తర తెలంగాణ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి చేతుల మీదుగా కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి అంబటి జోజి రెడ్డి మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా బండ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ..కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి అంబటి జోజి రెడ్డి తన నియోజకవర్గ మేనిఫెస్టో రూపొందించడం జరిగిందని, ఇది ఈ నియోజకవర్గానికే పరిమితమైన మేనిఫెస్టో మాత్రమేనని రాష్ట్ర వ్యాప్త మేనిఫెస్టో కూడా అతి త్వరలో ప్రజల ముందు ఉంచుతామన్నారు. కరీంనగర్ అభ్యర్థి అంబటి జోజిరెడ్డిని కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు సింహం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్యపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్నారని అన్నారు. నెల రోజులుగా ప్రచారంలో దూసుకెళ్తున్నారని, ప్రజా సమస్యలపై పోరాడే తత్వం తనదని పేర్కొన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ ప్రజల వెంటే ఉన్నారన్నారు. స్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నికార్సైన, అవినీతి లేని, పారదర్శక పాలన అందిస్తారని అన్నారు.



మేనిఫెస్టో విడుదల చేస్తున్న బండ సురేందర్ రెడ్డి

అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్ లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు తేజ్ దీప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జిల్లా నాయకులు కురువెల్లి శంకర్, చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల విజయ్ కుమార్, చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ పేద్దెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాసిన రాతలే చిరస్థాయిగా నిలుస్తాయి



నవతెలంగాణ-కరీంనగర్ : మనం చేసిన పనులు చెరిగిపోవచ్చు కానీ రాసిన రాతలే చిరస్థాయిగా నిలుస్తాయని ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు, భవానీ సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ ఫిలింభవన్‌లో ఆర్యాణి సకల కళా వేదిక కరీంనగర్, శ్రీగౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ మంథని వారు సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి సాహితీ రికార్డు పురస్కారాల ప్రధానోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కవులు కవిత్వం రాయడంలోని మెలకువలను గ్రహించి చక్కని కవిత్వాన్ని సాహితీ లోకానికి అందించాలని, సమాజం హితమే సాహిత్య లక్ష్యమని అన్నారు. సభాధ్యక్షులు శ్రీగౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ వ్యవస్థాపకులు దూడపాక శ్రీధర్ మాట్లాడుతూ..రాయాలన్న కోరిక, తపన కవికి ఉండాలని, చరిత్రలో కవిని సజీవంగా నిలిపేది కవి రచనలేనని అన్నారు. ఒక గంట ఆరు కవితలు పోటీల్లో పాల్గొన్న 60 మంది కవులకు అంతర్జాతీయ స్థాయి రికార్డు పురస్కారాలను ముఖ్య అతిథి వైరాగ్యం ప్రభాకర్ సంస్థ అధ్యక్షులు దూడపాక శ్రీధర్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, విమర్శకులు సంస్థ ప్రధాన సలహాదారు పొర్ల వేణుగోపాల రావు, తెలుగు వెలుగు సాహిత్య వేదిక తెలంగాణ రాష్ట్ర ఛైర్మెన్ డాక్టర్ మోటూరి నారాయణ రావు, కణిక వాట్సాప్ గ్రూపు అడ్మిన్ రమాదేవి కులకర్ణి, ప్రముఖ కవి జనశ్రీ జనార్ధన్, ఎక్కలదేవి మోహన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

త్యాగాల నేల మీద బహుజన రాజ్యం తేవాలి

నవతెలంగాణ - వీర్నపల్లి : త్యాగాల నేల మీద బహుజన రాజ్యం రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వర్ధవెల్లి స్వామి గౌడ్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో ఆదివారం బహుజన సమాజ్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు వర్ధవెల్లి స్వామి గౌడ్ ప్రారంభించారు. అనంతరం సిరిసిల్ల సింహగర్జన భారీ బహిరంగ సభ పోస్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిరిసిల్ల నియోజకవర్గం అభ్యర్థిగా బహుజన సమాజ్‌పార్టీ బీసీ నేత ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన పిట్టల భూమేశ్ ముదిరాజ్‌కు టికెట్ కేటాయించారు. ఎప్పటినుంచో ఏలుతున్న భవిష్యత్ ముఖ్యమంత్రిగా కలలు కంటున్న కేటి రామారావును గద్దె దించేందుకు బరిలోకి దించుతున్నట్టు తెలిపారు. ఈ అణగారిన ప్రజలకు ఏనాడూ కూడా టికెట్స్ కేటాయించని పార్టీలకు చరమ గీతం పాడాలన్నారు. ఇప్పటి వరకు కూడా సామాజిక వర్గాలు ఏనాడూ కూడా ఒక్క ఎమ్మెల్యేను గెలిపించుకోలేదన్నారు. భవిష్యత్‌లో ఒక బీసీ బిడ్డను గెలిపించుకోవాలన్నారు. నవంబర్ 1వ తేదీన సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో జరిగే సిరిసిల్ల సింహగర్జన భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు



ప్రవీణ్ కుమార్ వస్తున్నాడని తెలియగానే ఎన్నో రకాల కుట్రలు పన్నుతున్నారని మీ కుట్రలు పన్ని పర్మిషన్ కూడా నిరాకరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న బహిరంగ సభ విజయవంతం చేసి చూపిస్తామన్నారు. గ్రామాలనుంచి బహిరంగ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సిరిసిల్ల ప్రజలు ఒక్కసారి ఆలోచించి ఒక బీసీ బిడ్డను ముదిరాజ్ బిడ్డను గెలిపించుకునే అవకాశం వచ్చిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఎస్పీ ఏనుగు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్, బీఎస్పీ మాజీ అధ్యక్షుడు చాకలి రమేశ్, బీఎస్పీ జిల్లా ప్రచార కార్యదర్శి యారపు రాజబాబు, జిల్లా ఇసి మెంబర్ తాటిపెల్లి అంజన్న, నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి సోమారపు మద్దతుగా చేరికలు

నవతెలంగాణ-గోదావరిఖని:
పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌కి చెందిన శెట్టి సంపత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు 100 మంది స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణకు మద్దతు తెలిపారు. ఈ మేరకు ఆదివారం సోమారపు సత్యనారాయణ వారికి కండువా కప్పి తన పక్షానికి ఆహ్వానించారు. గతంలో సోమారపు సత్యనారాయణ అవినీతి రహిత పాలన అందించారని, అందరికీ అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సేవ చేసిన నాయకుడని, తిరిగి ఆయనను గెలిపించుకుంటామని ఈ సందర్భంగా ఆయన పక్షాన చేరిన వారు తెలిపారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న సత్యనారాయణ

రామగుండంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు తోట వేణు రూపొందించిన బీఆర్ఎస్ పార్టీ సైకిల్ ప్రచార రథాలను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రామగుండం ఎన్నికల ఇన్‌చార్జీ నారదాసు లక్ష్మణ్ రావు తదితరులున్నారు.


ప్రచార రథాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సకల వర్గాలకు అండ సీఎం కేసీఆర్

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల కోసం పలు సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజల కోసం మెడికల్ కళాశాల ఏర్పాటు చేయించానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధి 29వ డివిజన్ బస్టాండ్ ఏరియాలో ఎమ్మెల్యే ఎన్నికలు ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ భవితకు భరోసాగా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ రూపొందించారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అచ్చ వేణు, కాలువల సంజీవ్, శ్రీనివాస్, తోకల రమేష్, గంగరాజు, సట్టు శ్రీనివాస్ తదితరులున్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చందర్

గోదావరిఖనిలో బేబీ స్టూడియో ప్రారంభం

నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖని పట్టణంలోని అడ్డగుంటపల్లి సర్కిల్‌లో పోగుల విజయ కుమార్, కొలిపాక అఖిల్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లిల్లీ పుట్ బేబీ స్టూడియోను పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి భాస్కర్, జిల్లా గౌరవ సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి, ఎలగందల శ్రీనివాస్‌లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గోదావరిఖని, పరిసర ప్రాంత ప్రజలు, ఫోటో వీడియో గ్రాఫర్లు బేబీ స్టూడియోను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్ల సతీష్ పాల్గొన్నారు.


స్టూడియోను ప్రారంభిస్తున్న రెడ్డి భాస్కర్

సింగరేణి కార్మికుల సమస్యలను ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి

▸ సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణి కార్మికుల సమస్యలను ఆయా పార్టీలు వారి ఎన్నికల మ్యానిఫెస్టో చేర్చాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రామగుండం, బెల్లంపల్లి రీజయన్ రాష్ట్ర వర్క్‌షాప్ గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన భూపాల్ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బొగ్గు గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రధాన పార్టీలు మ్యానిఫెస్టో లో చేర్చాలని, ప్రధానంగా కార్మికుల సొంత ఇంటి పథకం అమలు, మారుపేర్ల మార్పుల సమస్యలు పరిష్కారం కోసం ఏ పార్టీలైతే ముందుకు వస్తాయో.. ఆ పార్టీల గెలుపు కోసం కార్మికులు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. అంతే కాకుండా డిసెంబర్‌లో సింగరేణి ఎన్నికలు రాబోతున్నాయని, సింగరేణి కార్మికుల సమస్య లపై నిరంతరం పోరాడుతున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూను గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, రామగుండం వన్ ఏరియా బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు మేదరి సారయ్య, మెండే శ్రీనివాస్, జె.గజేంద్ర, ఏ.మహేష్, ఆరెపల్లి రాజమౌళి, ఆర్జీ-2 అధ్యక్షుడు ప్రవీణ్,ఆర్జీ-3తోట నరహరిరావు, కార్మికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై గడపగడపకు ప్రచారం

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం పోతారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో, అదేవిధంగా హరిపురం గ్రామాల్లో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. పోతారం ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీల మ్యానిఫెస్టో కార్డులను ప్రజలకు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ మంథని అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం లభిస్తోందని, ఈ పథకాన్ని మహిళలు మెచ్చుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చెల్కల జితేందర్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్ర మల్లయ్య, మాజీ ఎంపీటీసీలు బండ సమ్మయ్య, నెత్తెట్ల కొమురయ్య, నాయకులు చెల్కల ఓదెలు, చెల్కల కాంతయ్య చెల్కల కిషన్, రాజు, చరణ్, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న నాయకులు

రెండో విడత గొర్రెల పంపిణీ లబ్దిదారులకు నగదు బదిలీ చేయాలి

నవతెలంగాణ-ముత్తారం:
తెలంగాణలో రెండో విడత గొర్రెల పంపిణీ లబ్దిదారులకు నగదు బదిలీ చేయాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ముత్తారం మండల కేంద్రంలో యాదవ సంఘం మండలాధ్యక్షుడు కాసు తిరుపతి యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. యాదవులకు, తెలంగాణ ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యాదవ, కురుమ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో రెండో విడత గొర్రెల పంపిణీ పథకంలో మిగిలి ఉన్న గొర్రెల యూనిట్లను నగదు బదిలీగా మార్చాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 100 కోట్లు ఉన్న ఎన్సీడీసీ రుణాలను మాఫీ చేయాలన్నారు. ఇప్పటికైనా నగదు రూపంలో పంపిణీ చేయకపోతే నవంబర్ 2న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమాన్ని ముత్తారం మండలంతో సహా పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న గొల్ల కురుమలు హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ముత్తారం మండల యాదవ సంఘం అధ్యక్షుడు కాసు తిరుపతి యాదవ్, గౌరవ అధ్యక్షుడు మారేడు గుండా రాజయ్య, యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బక్కతట్ల కుమార్ యాదవ్, గ్రాడ్యుయేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్కల జితేందర్ యాదవ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు తాత సదానందం యాదవ్, జంగా కొమురయ్య యాదవ్, నాయకులు పెద్దమ్మల గట్టయ్య యాదవ్, మారం రఘు యాదవ్ తదతరులున్నారు.


మాట్లాడుతున్న నాయకులు

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
పాలకుర్తి మండలం బామ్లానాయక్ తండా, రాజీవ్ తండా గ్రామాల నుంచి బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సర్పంచ్, కేశోరాం కాంట్రాక్ట్ యూనియన్ అధ్యక్షులు సూర సమ్మయ్య ఆదివారం వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాల్‌సింగ్, మాజీ ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ శుక్లాల్, యూత్ నాయకులు అంజినాయక్, రాజేష్ నాయక్ తదితరులున్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న సూర సమ్మయ్య

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ సీనియర్ నాయకులు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బర్ల చంద్ర మౌళి, బిరుదు రాజన్న, నాంసాని నారాయణ, బర్ల రూపేష్, బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఆదివారం పెద్దపల్లి జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో వారు బీఆర్ఎస్‌లో చేరగా, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్మన్

ఇంటింటా సోమారపు సత్యనారాయణ ప్రచారం


ప్రచారం చేస్తున్న సోమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:
గతంలో లక్షీపురం, వీర్లపల్లి గ్రామాల ప్రజలు స్వతంత్ర అభ్యర్థిగా తాను పోటీ చేసిన తరుణంలో ఎంతో నమ్మకంతో గెలిపించారని, మళ్లీ ఇప్పుడు కూడా గెలిపించుకోవడానికి వారు సిద్ధంగా ఉన్నారని, రామగుండం స్వతంత్ర అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. ఆయన తన ప్రచారాన్ని ఆదివారం లక్ష్మీపురం, వీర్లపల్లి గ్రామాల్లో కొనసాగించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని చేపట్టారు. ప్రజలను కలుసుకుంటూ తాను గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఎవరైతే దళారులను నమ్మి మోస పోయిన బాధితులకు గెలిచాక న్యాయం చేస్తానని హమీ ఇచ్చారు. కార్యక్ర మంలో సోమా రపు లావణ్య అరుణ్‌కుమార్, రాజమణి, కుసుమ, బిక్షపతి, వెంకట స్వామి, పిడుగు కృష్ణ, ప్రవీణ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

రామగుండంలో బలమైన రాజకీయ శక్తిగా బీఆర్ఎస్

▸ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండంలో బలమైన రాజకీయ శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ఏర్పడిందని 60 వేల సాధారణ 15 వేల క్రియాశీల సభ్యులు కలిగి ఉందని, ఈ సారి రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రామగుండం అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జీ నారదాసు లక్ష్మణ్ రావుతో కలిసి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి రామగుండం నియోజకవర్గంలో ఒక బలమైన శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ఎదిగిందన్నారు. రామగుండం నియోజకవర్గంలో 400 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టానని, రోడ్లు, డ్రైనేజీలు, చౌరస్తాల సుందరీకరణ చేపట్టామన్నారు. రామగుండం ప్రజలు చైతన్యవంతు లని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే అసత్య ప్రచారాలను నమ్మరని అన్నారు ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, మాదాసు రామ్మూర్తి, నడిపెల్లి మురళీధర్ రావు, చెరుకు బుచ్చిరెడ్డి, నూతి తిరుపతి, తోడేటి శంకర్ గౌడ్,అంజయ్య తదితరులున్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

అభివృద్ధికి పట్టం కట్టండి

ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

సుల్తానాబాద్ నవతెలంగాణ

అభివృద్ధి చేసే వారిని గుర్తించి పట్టం కట్టాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్‌లో ఆర్యవైశ్య సంఘం వ్యాపారులతో బట్టల దుకాణం వ్యాపారులతో.. కిరాణా దుకాణం వ్యాపారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తనను రెండుసార్లు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని... ఈసారి కూడా మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకే ఓట్లు వేసి గెలిపించుకోవాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. వ్యాపారులందరూ సహకరించి తనను



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నగునూరి అశోక్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం పట్టణ గౌరవ అధ్యక్షుడు కొమురవెల్లి రామ్మూర్తి, అధ్యక్షుడు కొమురవెల్లి భాస్కర్, పల్లా శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి పాల్గొన్నారు.

బీఎస్పీలోకి పలువురి చేరిక

నవ తెలంగాణ -సుల్తానాబాద్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దాసరి ఉష

బహుజన్ సమాజ్‌పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష సమక్షంలో సుల్తానాబాద్‌కు చెందిన జువ్వాజి సంపత్ మాజీ వార్డ్ మెంబర్, పోలు శ్రీనివాస్ మాజీ వార్డ్‌మెంబర్, మెరుగు కృష్ణ పద్మశాలి సంఘం పెద్దపెల్లి జిల్లా సెక్రెటరీ, అరేపల్లి రాహుల్, దూడెం రమేష్‌లు బహుజన్ సమాజ్ పార్టీలో చేరగా వారికి దాసరి ఉష కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేష్ పటేల్, సుల్తానాబాద్ మండల కోశాధికారి ఆల్లేపు చంద్రశేఖర్, రోహిత్, మేకల రాజయ్య,పోలురాము పాల్గొన్నారు.

పుట్ట మధుకు అత్యధిక మేజార్టీయే లక్ష్యం

ప్రచార కమిటీ అధ్యక్షుడు సెగ్గెం రాజేష్

నవతెలంగాణ-మంథని



మాట్లాడుతున్న రాజేష్

మంథనిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు అత్యధిక మేజార్టీయే లక్ష్యంగా పని చేస్తా మని బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార కమిటీ అధ్యక్షుడు సెగ్గెం రాజేష్ అన్నారు.ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ పుట్ట మధు ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టార న్నారు.మధు చేపట్టిన పనులు ఆయనను గెలిపిస్తాయన్నారు. తాను పార్టీ వీడితే ఓర్చుకోలేని కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.ఈ సమావేశంలో నాయకులు ఏగోళాపు శంకర్ గౌడ్,తగరం శంకర్ లాల్,జంజర్ల శేఖర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి పలువురి చేరిక

నవతెలంగాణ-మంథని



పార్టీ కండువా కప్పుతున్న పుట్ట మధూకర్

మంథని నియోజకవ ర్గానికి చెంది న ఆయా మండలాల్లోని కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. కమాన్‌పూర్ మండలం పెరపెల్లి గ్రామానికి చెందిన యువకులు 50 మందిబీఆర్ఎస్‌లో చేరారు.మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.

మహిళా సాధికారత బీజేపీతోనే సాధ్యం

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

నవతెలంగాణ-మంథని

మహిళ సాధికారత బీజేపీతో సాధ్యమని మహిళా శక్తి ప్రపంచానికి తెలిపే సమయం ఆసన్నమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు.పెద్దపల్లి జిల్లా మంథని బీజేపీ పార్టీ ఆఫీస్‌లో మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్,మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు బోసెల్లి మౌనికల ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో సుమారు 40 మంది మహిళలు చేరారు.అనంతరం సునీల్ రెడ్డి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సునీల్‌రెడ్డి

మాట్లాడుతూ ఆడవాళ్లు అంటే వంట ఇంటికి పరిమితం కాదన్నారు. మహిళలకు చట్ట సభలో 33 శాతం రిజర్వేషన్లు మోడీ కల్పించారన్నారు.

అభివృద్ధికి మారుపేరు దాసరి మనోహర్ రెడ్డి

దాసరి పుష్పలత రెడ్డి

నవ తెలంగాణ -సుల్తానాబాద్



ప్రచారం చేస్తున్న దాసరి పుష్పలత

నియోజకవర్గ అబివృద్ధికి మారు పేరే దాసరి మనోహర్ రెడ్డి అని అభివృద్ధి ప్రధాతను మూడో సారి ఆశీర్వ దించి అసెం బ్లీకి పంపా లని పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సతీమణి దాసరి పుష్పలత ప్రచారాన్ని నిర్వహించారు. సుల్తానాబాద్ పట్టణం లోని శాస్త్రీనగర్,స్వప్న కాలనీలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారాన్ని నిర్వహి ంచారు. ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఎంపీటీసీ రాజీనామా

నవతెలంగాణ -సుల్తానాబాద్ రూరల్

బీఆర్ఎస్ పార్టీకి నారాయణపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ పొన్నం చంద్రమౌళి గౌడ్ రాజీనామా చేశారు. ఆదివారం నారాయణపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రమౌళి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కోసం గత 17 సంవత్సరాలుగా అహర్నిశలు కృషి చేశానని అన్నారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కోసం రెండు సార్లు తన గెలుపులో ప్రధాన పాత్ర పోషించినా పార్టీలో ఆదరణ కరువైందనిఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



మాట్లాడుతున్న పొన్నం చంద్రమౌళి గౌడ్

పర్శరాములు, మూల మొండయ్య, పొన్నం రవి, ఎలిగేటి సది, సదానందం సతీష్ వెంకటేష్ కుమార్ బుర్ర రాములు గౌడ్‌లు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన చల్లా నారాయణరెడ్డి

నవతెలంగాణ-మంథని



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కిషన్‌రెడ్డి

ఇటీవల భారతీయ రాష్ట్ర సమితి పార్టీకి చల్లా నారాయణరెడ్డి రాజీనామా చేసి ఆదివారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.ఇటీవల బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన కాటారం సింగిల్ విండో చైర్మన్ చల్లా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరి కమలం గూటికి చేరుకున్నారు. దీంతో మంథని నియోజక వర్గ బిజెపి టికెట్ చల్లకే దక్కుతుందని జోరుగా ప్రచారం సాగుతుంది.

కాంగ్రెస్‌లోకి గోస్కుల సదయ్య

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్



విజయ రమణారావుతో సదయ్య

పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు సుల్తానాబాద్ మండలంలోని కదంబపూర్ గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గోస్కుల సదయ్య తెలిపారు. ఆదివారంకాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యేచింతకుంట విజయ రమణారావు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

తనిఖీల్లో 94 లక్షల 63 వేలు జప్తు, 89లక్షల49 వేలు నగదు విడుదల

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

నవ తెలంగాణ- పెద్దపల్లి : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు మొత్తం నగదు 94 లక్షల 63 వేల 860 నగదు జప్తు చేయగా,జిల్లా గ్రీవెన్స్ కమిటీకి సమర్పించిన ఆధారాలను పరిశీలించి జప్తు చేసిన నగదు నుంచి 89 లక్షల 49 వేల 850 నగదును విడుదల చేసినట్లు కలెక్టర్, జిల్లాఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం నియోజకవర్గంలో 34 లక్షల 45వేలు నగదు జప్తు కాగా, పూర్తి నగదు విడుదల చేసినట్లు తెలిపారు.మంథని నియోజకవర్గంలో 40 లక్షల 33 వేల 860 నగదు జప్తు కాగా, 36 లక్షల 69 వేల 850 విడుదల చేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్‌లోకి సతీష్ బాబు

నవతెలంగాణ- సుల్తానాబాద్ రూరల్ (ఏలిగేడు)



సతీష్ బాబు

బీఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి చేరతున్నట్లు బీఆర్ఎస్ నాయకులు ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు అన్నారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేదని గత రెండు పర్యాయాలు దాసరి మనోహర్ రెడ్డి గెలుపు కొరకు తన వంతు కృషి చేశానని అయినా పార్టీలో గుర్తింపు లేదని ముఖ్యంగా గత ఎన్నికల్లో వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

గనుల విభాగాలలో ప్రచారం నిషేధం

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:

రానున్న శాసన సభ ఎన్నికల సందర్భంగా సింగరేణి గనులు,విభాగాలలో రాజకీయ ప్రచారం చేయడం నిషేధమని ఏరియా డీజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కంపనీ సర్క్యూలర్ **CRP/PER/IR/D/ 98/1251,** ప్రకారము తెలంగాణ రాష్ట్ర శాసన సభకు సార్వత్రిక ఎన్నికల సంధర్భంలో ఎస్‌సీసీఎల్ సంస్థలోని గనులు, డిపార్ట్మెంట్‌లలో ఎన్నికల ప్రచా రాన్ని నిర్వహించేందుకు ఏ రాజకీయ పార్టీ అభ్యర్థిని అనుమతించరాదని తెలిపారు.

సంక్షేమ పథకాలే ఆయుధంగా ప్రజల్లోకి వెళ్లాలి

బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు మూల విజయారెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:

సంక్షేమ పథకాలే ఆయుధంగా ప్రజ ల్లోకి వెళ్లాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు మూల విజయారెడ్డి బీఆ ర్ఎస్ నా యకు లకు సూచించారు. ఆదివారం 8వ కాలనీ లోని టీబీ జీకెఎస్ కార్యాలయంలో మహిళా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు చూపి ఓటు అడగాలని వారు అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా రామగుండం గడ్డ మీద ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సాగంటి శంకర్,బాదే అంజలిదేవి, కిషన్ రెడ్డి విజయాచంద్రశేఖర్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన ఐల రమేష్

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్ :

ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిచేందుకు కృషి చేయాలని ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఐల రమేష్‌కు సూచించారు. ఆదివారం సుల్తానాబాద్ మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఐల రమేష్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జీ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావుతో పాటు ప్రజా ప్రతినిధులతో కలిసి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలో తిరిగి మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, 9 సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలు విశ్వసిస్తున్నారని రానున్న ఎన్నికల్లో 100 సీట్లను కైవసం చేసుకొని అధికారం చేపడతామన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని భవిష్యత్తులో మీ రాజకీయ భవిష్యత్తుకు తనదే బాధ్యతనని తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తానని ఐల రమేష్‌తో అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, నాయకులు కోమటిపల్లి సదానందం, గుంజపడుగు హరి ప్రసాద్‌లు పాల్గొన్నారు.



కేటీఆర్‌తో సుల్తానాబాద్ బీఆర్ఎస్ నాయకుడు ఐలరమేష్

'స్మార్ట్'గా రాజకీయ పార్టీల ప్రచారం

ఎన్నికల ప్రచారానికి వాట్సాప్, ఫేస్‌బుక్ యాప్‌లను వినియోగించుకుంటున్న అభ్యర్థులు

యూట్యూబ్ లింక్‌లు, లైవ్‌లద్వారా ప్రచార కార్యక్రమాలు!

పంచ్ డైలాగ్‌లతో వీడియోలు చేసి వైరల్ చేస్తున్న వైనం..



నవతెలంగాణ- జగిత్యాల

సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారం చేస్తున్నప్పటికీ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి స్మార్ట్ ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రజల నుంచి సైతం సోషల్ మీడియా ప్రచారానికి ఎక్కువ ఆసక్తి కనిపించడం విశేషం. దీంతో గతానికి భిన్నంగా విచ్చలవిడిగా కరపత్రాలు పంచడం, ప్రెస్‌మీట్లు పెట్టడం లాంటి కార్యక్రమాలు తగ్గించారు. ప్రతి ఒక్కరికీ స్మార్ట్ ఫోన్ ఉండడం, ఇంటర్‌నెట్ అపరిమితంగా వినియోగిస్తున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా భారీ ఎత్తున ప్రచారం చేసేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గం, మండలం, గ్రామం, వార్డుల వారీగా, కులాలు, సంఘాల వారీగా, యువజన సంఘాల పేరిట ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకున్నారు.

సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించేందుకు గాను ప్రత్యేకంగా బృందాలు ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ప్రచారం చేసినా ఆయా ప్రచారం అన్ని గ్రూపుల్లో వచ్చే విధంగా ప్లాన్ చేసుకుని ముందుకు వెళుతున్నారు. ఫేస్‌బుక్ లైవ్‌లు, యూట్యూబ్ లైవ్‌లు సైతం పెట్టుకుని ప్రచారం సాగిస్తున్నారు.

పార్టీల మేనిఫెస్టోలోని పథకాల గురించి ప్రచారం చేస్తూనే స్థానిక అంశాలనూ ప్రచారాస్త్రాలుగా చేసుకుంటున్నారు. కరపత్రాలను పరిమిత సంఖ్యలో ముద్రించి, వాటిని పీడీఎఫ్ ఫైల్ తయారు చేయించి వాట్సాప్ గ్రూపుల ద్వారా భారీగా వైరల్ చేస్తున్నారు. వాట్సాప్ స్టేటస్‌లకు సైతం మరింత ప్రాధాన్యత పెరగడం గమనార్హం. వ్యక్తుల వాట్సాప్ స్టేటస్‌లను బట్టి సదరు వ్యక్తి ఆలోచనలను అంచనా వేసుకుంటూ అందుకు అనుగుణంగా అలాంటి వ్యక్తులను కన్విన్స్ చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

'కొందరు యువకులు మాత్రం జిల్లాలో పార్టీలకు అతీతంగా ప్రభుత్వ వైఫల్యాలు, అపరిష్కృత సమస్యలు, పోటీ పరీక్షల విషయమై ప్రభుత్వం వైఫల్యాలు, పేపర్ లీక్‌లు తదితర అంశాలను వైరల్ చేస్తుండగా, స్థానిక సమస్యలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన గ్రామస్తులు

మండలంలో వికాస్‌రావు పర్యటన

నవతెలంగాణ-మేడిపల్లి

ఉమ్మడి మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి, మచాపుర్, దమ్మన్నపేట, కల్వకోటలో బిజెపి నాయకులు ప్రముఖ రేడియాలజిస్ట్ చెన్నమనేని వికాస్‌రావు సుడిగాలి పర్యటన చేశారు. వల్లంపలిలో 20 మంది యువకులు, మచపుర్‌లో 80 మంది, దమ్మన్నపేటలో 25, కల్వకొటలో 25 మంది చేరారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో కరీంనగర్ జాయింట్ కన్వీనర్ కృతమ్ దశరథరెడ్డి, జగిత్యాల జిల్లా కార్యదర్శి మకిలి ఇజ్రాయిల్, కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి అన్నడి జలపతిరెడ్డి, ఎస్ ఎన్‌రెడ్డి, జగిత్యాల జిల్లా యువమోర్చ ప్రధాన కార్యదర్శి క్యాతం మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు, రేపు పోలింగ్ సిబ్బందికి శిక్షణ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బందికి నేడు, రేపు మొదటి విడత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాలలో పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహించనున్న పోలింగ్ సిబ్బందికి జగిత్యాలలోని ఎస్.కె. ఎన్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ధర్మపురిలోని ఎస్.టి. బాలుర వసతి గృహం, కోరుట్లలోని ప్రభుత్వ బాలికల జూనియ కళాశాలలో శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. సిబ్బందికి ఉదయం, మధ్యాహ్నం సమయాలలో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 22, 37 వార్డుల్లో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గుంతలు, కయ్యలతో ప్రమాదకరంగా మారిన బైపాస్ రోడ్డును బాగు చేశామని, కృష్ణానగర్, అరవింద్‌నగర్‌లో కొత్త పైపు లైన్‌లు నిర్మించి తాగు నీటి సమస్యలు తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంట కౌన్సిలర్‌లు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

తనిఖీల్లో నగదు పట్టివేత

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని జిల్లా సరిహద్దు గల గండి హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ తనిఖీల్లో నగదును పోలీసులు పట్టుకున్నారు. రూ.58 వేల 500 పట్టుకున్నారు. ఆర్మూర్ నుంచి కోరుట్లకు వెళ్తున్న ఓ వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. నగదుకు సంబం ధించిన సరైన పత్రాలు లేనందున సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ ఉమా సాగర్ తెలిపారు.

బీఆర్ఎస్‌ను ఓడించాలి

కోరుట్ల బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్



నవతెలంగాణ-మల్లాపూర్

ప్రజలను దోచుకుంటున్న బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలని నిజామాబాద్ ఎంపీ, కోరుట్ల బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. ఆదివారం మండలంలోని సిరిపూర్ గ్రామంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో పార్టీ బూత్ స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హౌస్ కమిటీ వేసి ఫ్యాక్టరీని నడిపిస్తే, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక కమీషన్లకు కక్కుర్తి పడి ఫ్యాక్టరీని మూసివేసి చెరుకు రైతులను రోడ్డున పడవేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్, వెంకట్ జేఎన్ సునీత,జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం గాంగదర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్ సీనియర్ నాయకులు సుఖేందర్‌గౌడ్, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, గున్నాల శ్రీనివాస్, ముత్యాల చంద్రశేఖర్ శంకర్ మహేష్, శివకుమార్, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

సివిజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా



పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-జగిత్యాల

ప్రతి ఒక్క పౌరుడు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. ఓటర్ లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫొటోలు, లైవ్ వీడియోలను సివిజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై 100 నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. లైవ్ ఫొటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్‌లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమేటిగ్గా లోకేషన్ నమోదు అవుతుందని తెలిపారు. సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత ప్రసంగాలు చేసినా పార్టీల అభ్యర్థులు పంపిణీ చేసే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలపై ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో 24 గంటలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల పరిధిలో ఇప్పటి వరకు 109 ఫిర్యాదులు అందాయని, వాటిపై ఆయా రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



నవతెలంగాణ-మల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదేండ్లు చేసినా అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని సాతారం గ్రామంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బొడ్డు రాజేష్ ఆధ్వర్యంలో బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చిన్నారాజం, నాయకులు రాజారెడ్డి బాలు, రాజం, తుక్కయ్య మల్లారెడ్డి లక్ష్మి రాజం తదితరులున్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సుంకెరవిశంకర్

నవతెలంగాణ- మాల్యాల

అభివృద్ధిని చూసి ఓటేయాలని బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ అన్నారు. మల్యాల మండలం రాజారం, పోతారం, ఓగులాపూర్, రాంపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు అభివృద్ధిని చూసి ఓర్వలేక జీర్ణించుకోలేక పోతున్నారని ఆరోపించారు.కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కమలాకర్‌రావు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు.

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన పిట్ల శంకర్ లక్ష్మిల కుమారుడు సాయికుమార్ వివాహానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు. శ్వేతతో జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేమూరి లత, నేమూరి సత్యనారాయణ, రాజేందర్, పెంద్యాల చిన్నసాయన్న, పిట్టల వంశీ, పిట్ల సాగర్, వాల్గోట్ నరేష్, నేమూరి నరేష్, తదితరులు పాల్గొన్నారు.



త్యాగాలు మావి.. భోగాలు మీవా..?

కాంగ్రెస్, బీజేపీలు ఒక్క విద్యార్థి నాయకుడికి టికెట్ ఇవ్వలేదు : తెలంగాణ ఉద్యమ నేత దరువు ఎల్లన్న


నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో ఒక్క విద్యార్థి నాయకుడికి టికెట్ ఇవ్వలేదని, త్యాగాలు మావి భోగాలి మీవా అంటూ కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ ఉద్యమకారుడు దరువు ఎల్లన్న ప్రశ్నించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎల్లన్న మాట్లాడారు. బీజేపీలో రెండు ఏండ్లు కష్టపడితే ఎన్నికల సమయంలో పక్కకు పెట్టారని, తనకు అన్యాయం జరిగినందుకే బీజేపీకి రాజీనామా చేసినట్టు స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నక్కజిత్తుల వేషాలు వేస్తూ, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులకు అన్యాయం చేశారని, డబ్బులు ఉన్నవాళ్లకు మాత్రమే టిక్కెట్లు అంటగడుతున్నారని మండిపడ్డారు. రెండు పార్టీల తరుపున తనకు అన్యాయం జరిగిందని తెలిపారు. విద్యార్థి అమరవీరుల త్యాగాల సాక్షిగా, తెలంగాణ ఉద్యమంలో జీవితాలు పణంగా పెట్టి, జైలుకు వెళ్లిన విద్యార్థి నాయకులను ఎన్నికల వరకు వాడుకొని ఎన్నికల్లో వారికి టికెట్లు ఇవ్వకుండా అన్యాయం చేశారని దుయ్యబట్టారు. తెలంగాణను ఇచ్చినమని ఒకరు.. మద్దతు ఇచ్చినమని మరొకరు.. తమ స్వార్థ ప్రయోజనాల కోసం రెండు పార్టీలు తెలంగాణను ఆగం పట్టించారని విమర్శించారు. ఉద్యమకారులు, విద్యార్థులు, మేధావులంతా ఏకమై ప్రజాక్షేత్రంలో మరో ఉద్యమం వైపు తెర తీయావలసిన సమయం ఆసన్నమైందన్నారు. నమ్మకంలేని పార్టీలను పక్కనపెట్టి, ఉద్యమ పార్టీలకు మద్దతు ఇస్తామని చెప్పారు. తెలంగాణను మనమే కాపాడు కుందామని, మళ్లీ పాత రోజులు రాబోతున్నాయన్నారు. ఢిల్లీలో ఉన్న అధిష్ఠానాన్ని ఒప్పించి తెలంగాణను సాధించామని గుర్తు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలో ఉన్న విద్యార్థి నాయకులు ఆలోచించి, ఉద్యమ పార్టీలకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : పారదర్శక నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందని సీఐ ఉపేందర్ పేర్కొన్నారు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ కేంద్రంలో బిఎస్ఎఫ్,జిల్లా జిల్లా పోలీసు సిబ్బందితో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ చేసిన అనంతరం సీఐ ఉపేందర్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శక, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళల తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి పట్టణంలోని నేతన్న చౌక్ వద్ద నుంచి పెద్దబజార్, రాళ్లబావి, శాంతినగర్, సిద్ధార్థనగర్, అంబేద్కర్ నగర్, విద్యానగర్, గీతనగర్, పోలీస్ స్టేషన్ వరకు బీఎస్ఎఫ్ బలగాలు, జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని ప్రజలకు సూచించారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్‌లు అన్ని ప్రాంతల్లో నిర్వహిస్తామని, ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద సాయుధ బలగాలు విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ఆర్ ఎస్ఐ రాజు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-బోయినిపల్లి : బోయినిపల్లి మండలం మాన్వాడ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సంపత్, వార్డు సభ్యులు పలువురు యువకులు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం, బిసిసెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ లు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుస రవీందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మిడ్ మానేరు నిర్వాసితులకు ఇస్తానన్న పరిహారం ఇవ్వకుండా నిర్వాసితులను మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. అనంతరం మేడిపల్లి సత్యం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో రెండుసార్లు ఓడిపోయిన, ప్రజల సమస్యల కోసమే పోరాటం చేశానని, తనను గెలిపించాలని కోరారు.



ఎన్నికల జోరు.. పాటల హోరు..

- ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థుల పాట్లు
- సొంత పేర్లతో ప్రత్యేక గీతాలు, వీడియోలు

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

పాట మనసుకు ప్రశాంతత ఇస్తుంది. నిద్రాణమై ఉన్న సమాజాన్ని మేల్కొల్పేలా ప్రేరేపిస్తుంది. అదే పాట ఓటర్ దేవుళ్ళని ప్రసన్నం చేసుకునేందుకు ఉపయోగపడుతుంది. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో అన్ని పార్టీల అభ్యర్థులు ప్రత్యేక గేయాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఎన్నికల ప్రచారం కోసం తమ పేర్లతో సొంతంగా పాటలు వీడియోలు ఆల్బమ్లు తయారు చేయించుకుంటున్నారు. ఒక్కో పార్టీ అభ్యర్థి కనీసం అర డజన్ పాటలతో కూడిన ఆల్బమ్‌లతో ప్రచార బరిలో దూకుతున్నారు.

సొంతంగా రికార్డు చేయించినవి విస్తృత ప్రచార్యం పొందిన ప్రచార గీతాలకు పేరడీగా రూపొందించి జనం ముందుకు వెళ్తున్నారు. పార్టీ అధిష్ఠానాలు అందించే గీతాలు వీటికి అదనం. ప్రచార వాహనాలకు స్పీకర్లు బిగించి గల్లీ గల్లీలో తింపుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు కొంత ఆర్థిక స్థోమత ఉన్న అభ్యర్థులు ప్రముఖ గేయ రచయితలతో పాటలు రాయించుకుంటున్నారు. తొలిసారి రంగంలోకి దిగుతున్న అభ్యర్థులు ప్రముఖ జానపద కళాకారుల సాయం తీసుకుంటున్నారు. ప్రస్తుతం గేయ రచయితలు మూడు నుంచి ఐదు లక్షలు తీసుకుని పాటల ఆల్బమ్‌లు అందిస్తున్నారు. ఒక్కో ఆల్బమ్ కనీసం 6దాకా పాటలు ఉంటాయి. అభ్యర్థి వీడియోతో కూడిన పాట కావాలంటే ఇంకో లక్షదాక అదనం. ఈ గీతాలు ఎంతోమందికి ఉపాధినిస్తున్నాయి ఒక వీడియో ఆల్బమ్ రూపకల్పనకు గేయ రచయిత సింగర్లు రీ రికార్డింగ్ బందం విభాగాల్లో నైపుణ్యం ఉన్న వారంతా పని చేయాల్సి ఉంటుంది కొన్ని రోజులుగా వస్తున్న ఆర్డర్లతో చేతినిండా పని ఉంటుంది ఈ ఎన్నికల్లో ఇప్పటివరకు కనీసం 30మంది దాకా అభ్యర్థులు సంప్రదించి ఆల్బమ్లకు ఆర్డర్ ఇచ్చారని జానపద కళాకారుడు చెప్పారు.

కళాకారులకు డిమాండ్

గేయ సంగీత దర్శకులతోపాటు జానపద కళాకారులకు ఎన్నికల ప్రచారంలో మంచి డిమాండ్ ఉంటుంది. ఎన్నికల సభలు సమావేశాలు ప్రారంభమయ్యే ముందు అన్ని పార్టీలు తమ విధానాలను వివరిస్తూ కళాకారులతో ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలు ఇప్పిస్తున్నాయి అభ్యర్థులు నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక జానపద బందాలతోనూ ప్రచారం చేస్తున్నారు.

గల్ఫ్ కార్మికుల అండగా ఉంటా...



నవతెలంగాణ - కోనరావుపేట : గల్ఫ్ కార్మికులకు అండగా ఉంటానని గెలిచిన ఓడిన ప్రజలతోనే ఉన్నానని వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రామన్నపేట గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామన్నపేట గ్రామానికి సరైన రవాణా వసతులు లేవని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనతో గ్రామానికి ఒరిగింది మేమీ లేదన్నారు. గ్రామం నుంచి ఉన్నత పదవులు ఉన్న కానీ గ్రామానికి ఎలాంటి అభివద్ధి జరగలేదని అన్నారు. మీ ఇంటి బిడ్డగా నేను వస్తున్నా గెలిపించాలని కోరారు.

యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా జలందర్



నవతెలంగాణ-బోయినిపల్లి : మండల కేంద్రానికి చెందిన గుంటి జలందర్ యువజన కాంగ్రెస్ బోయినపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా నియామితుయ్యాడు. కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం, బీసీ సెల్ అధ్యక్షులు కుస రవీందర్‌లు, జలందర్‌కి నియామక పత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గుంటి జలందర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, తడగొండ ఎంపీటీసీ ఉయ్యాలా శ్రీనివాస్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోయిని ఎల్లేష్ పాల్గొన్నారు.

రైతు ప్రభుత్వం కాంగ్రెస్ తోనే సాధ్యం..

- మర్రిపెల్లి ప్రాజెక్టు కోసం ఆందోళనలు చేసింది కాంగ్రెస్సే..
- వేములవాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అది శ్రీనివాస్



నవతెలంగాణ - వేములవాడ రూరల్ : రూరల్ మండలంలోని చెక్కపెల్లి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల ఒరిగిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే వడ్లకు క్వింటాలుకు రూ.2500 మద్దతు ధర కలిపిస్తామన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు రూ. 15000 పెట్టుబడి సాయం అందిస్తామని తెలిపారు. మర్రిపెల్లి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మర్రిపెల్లి ప్రాజెక్టుకోసం ఆందోళనలు చేసింది కాంగ్రెస్సేనని గుర్తుచేశారు.గడప గడపకు వెళ్లి ఆరు గ్యారెంటీలపై ప్రజలుకు వివరించారు.

విలీన గ్రామాల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉంది..

- గెలిచిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు



నవతెలంగాణ - వేములవాడ : తనకు వేములవాడ మున్సిపల్ విలీన గ్రామాల్లో ఉన్న సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందని, గెలిచిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చల్మెడ లక్ష్మీ నరసింహ రావు అన్నారు. గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా ఆదివారం జడ్పీ చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి వేములవాడ మున్సిపల్ విలీన గ్రామాలైన శాత్రాజుపల్లి 1,2,3 వార్డులతో పాటు నాంపల్లిలోని 5,6వ వార్డుల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆయా వార్డుల్లోకి వెళ్లిన చల్మెడకు వార్డుల్లోని మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఆయా వార్డ్ ప్రజలను ఉద్దేశించి చల్మెడ మాట్లాడారు. విలీన గ్రామాల్లో ఉన్న ప్రజలకు ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు, కుల సంఘాల భవనాలు, మహిళ సంఘాల భవనాలు అవసరం ఉందని, బీడీ కార్మికుల పీఎఫ్ వంటి మహిళ సోదరీమణుల సమస్యలు స్థానిక ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చారని, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అట్లాగే రాష్ట్రంలోని ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు సంక్రమంగా రావాలంటే మళ్లీ ఒకసారి బీఆర్ఎస్ పార్టీకి అధికారం ఇవ్వాలని, సీఎం కేసీఆర్‌ను 3వ సారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు.

బీడీ కార్మికుల పీఎఫ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా



వేములవాడ నియోజక వర్గంలోని బీడీ కార్మికులు, టేకేదార్ల సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చల్మెడ లక్ష్మీ నరసింహ రావు హామీ ఇచ్చారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో నియోజకవర్గంలోని టేకే దార్ల సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టేకేదార్లను ఉద్దేశించి చల్మెడ మాట్లాడారు. జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురైన బీడీ కార్మికులకు, టేకేదార్లకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గుర్తింపును తెచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీదన్నారు. అనంతరం పలువురు టేకేదార్లు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు చల్మెడకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, ఎంపీపీ బండ మల్లేశం, ప్యాక్స్ చైర్మెన్లు తిరుపతిరెడ్డి, సల్మాన్ రెడ్డి, కృష్ణ దేవరావు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, టేకేదార్ల సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల మైసయ్యతో పాటు నియోజకవర్గంలో ని సుమారు 500మంది టేకే దార్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
కరీంనగర్
సోమవారం | అక్టోబర్ 30, 2023 | www.navatelangana.com

10రోజుల్లో 70మంది బైండోవర్



నవతెలంగాణ - చందుర్తి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా స్వేచ్ఛ వాతావరణం ఉండాలని పోలీసులు క్రిమినల్ కేసులు ఉన్నవారిని ఇప్పటి వరకు వివిధ నేరాలకు పాల్పడ్డ వారిని 70మందిని బైండోవర్ చేసినట్లుగా స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

పోలీస్ హెచ్చరికలు..

మండలంలోని పలు గ్రామాల్లోని నేరస్తుల వివరాలు సేకరిస్తూ వారికి హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పోలీస్టేషన్‌కు పిలిపించి మండల తహశీల్దార్ ముందు బైండోవర్ చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు చేయకూడదని హుకూం జారీ చేస్తున్నారు.

రూ.లక్ష బాండ్‌తో ఒప్పందం..

బైండోవర్ చేసిన తర్వాత నేరస్తుడి నుంచి లక్ష రూపాయల బాండ్ పేపర్‌తో స్థానిక తహసీల్దార్ ముందు ఒప్పంద పత్రాన్ని రాయించుకుంటారు. బైండోవర్ చేసిన తదనంతరం ఆరు నెలల వ్యవధిలో నేరస్తుడు ఎలాంటి ఘటనలకు పాల్పడ్డా రూ.లక్ష చెల్లించాలి. లేదంటే పోలీసులు రిమాండ్ చేస్తారు.

నేరాలు చేస్తే చర్యలు తప్పవు..

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు చేసినా.. ప్రలోభాలకు పాల్పడినా.. వారిపై చర్యలు తప్పవని ఎస్సై అశోక్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని నేరస్తులను హెచ్చరించారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ - హుజూరాబాద్ : హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలానికి చెందిన 100మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వొడితల ప్రణవ్‌బాబు అధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్‌బాబు మాట్లాడుతూ.. హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే శక్తి వంచనా లేకుండా అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి చెందాలంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. పార్టీలో చేరిన వారిలో మండల ఉప సర్పంచ్‌ల ఫోరం మండల ఉపాధ్యక్షులు దంసాని తిరుపతి, తరిగొప్పుల నర్సయ్య, పెద్ది హరిశంకర్, పెద్ది అనిల్, పెద్ది శివకుమార్, అముర్త రాజ్కుమార్, కంచర్ల అశోక్, చిగుర్ల కుమార్, ఒట్టె దేవేందర్, మంకు అనిల్, పెద్ది శ్రీధర్ల చేరారు.

ఎమ్మెల్యే రసమయి ఆధ్వర్యంలో చేరికలు



నవతెలంగాణ - తిమ్మాపూర్ : రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మెన్, మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో మన్నెంపల్లి గ్రామానికి చెందిన 50మంది, అలుగునూర్ 8వ డివిజన్ చెందిన 50మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ మైనారిటీలకు కాంగ్రెస్ హయాంలో ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని, సీఎం కేసీఆర్ అయ్యాక మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావుల రమేష్, పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, తుమ్మనపెల్లి శ్రీనివాస్‌రావు, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, కార్పొరేటర్ సల్ల శారద రవీందర్, పోరండ్ల సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డిస్వామి రెడ్డి, సర్పంచ్ మేడి అంజయ్య, ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్, అశోక్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, బేతి శ్రీనివాసరెడ్డి, నార్ల అశోక్, బూడిద కిషోర్, దరిపెల్లి వేణు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి, చల్లా మహేందర్, పర్శరాములు, పడాల రమేష్, ముంజ సంపత్, లంక రవి, దాసం కమలాకర్ పాల్గొన్నారు.

ఆదర్శ యూత్ అధ్యక్షుడిగా చెరుకు శివకుమార్ గౌడ్

నవతెలంగాణ - శంకరపట్నం : మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామంలో ఆదర్శ యూత్ గౌరవ అధ్యక్షులు ఏనుగుల అనిల్, ఆధ్వర్యంలో ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా చెరుకు శివకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బొంగోని అభిలాష్, గుర్రం వంశీ, ఉపాధ్యక్షులుగా రావుల సుధీర్, బొంగోని శ్రీకాంత్, మొలంగూరు శ్రీధర్, మని సాయి, కోశాధికారిగా తోట అరవింద్, కార్యదర్శులుగా ఆనంద్, రాకేష్‌రెడ్డి, ప్రణీత్, గుర్రం అభిరాత్, సీనియర్ క్రీడాకారులు వంగోజు సంపత్, ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీ పథకాలను పక్కా అమలు చేస్తాం

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ



నవతెలంగాణ - శంకరపట్నం

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తామని మానకొండూర్ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండల పరిధిలోని మొలంగూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన 100రోజులు లోపే పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబాన్ని ఫామ్ హౌస్‌కే పరిమితం చేస్తామన్నారు. కౌలు రైతులకు, కౌలు బీమా, రైతు బీమా, పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు గోపగోని బసవయ్యగౌడ్, ఎండీ ఇసాముద్దీన్, తిరుపతి, శ్రీనివాసు, రమేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని మొగిలిపాలెం నర్సింగాపూర్, నుస్తులాపూర్, తిమ్మాపూర్, మన్నెంపల్లి, మహాత్మా నగర్, రామకృష్ణ కాలనీ గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో మానకొండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ గెలిపించాలనికోరారు. ఇంటింటా ఓటర్ల వద్దకు వెళ్ళి సీఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ కారు గుర్తుకే ఓటేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు రావుల రమేష్, మాజీ మండల అధ్యక్షుడు దుంద్ర రాజయ్య యాదవ్, ఎంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గడప గడప ప్రచారం..



నవతెలంగాణ - సైదాపూర్ : మండలం అమ్మనగుర్తి గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం ఆదివారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా వోడితెల సతీష్ కుమార్‌కు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు మేనిఫెస్టో వివరిస్తూ, ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు సోమరపు రాజయ్య, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి,సొసైటీ చేర్మన్లు కొత్త తిరుపతి రెడ్డి, బిల్లా వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కొండ గణేష్ రైతుబంధు కోర్డినేటర్ రావుల రవిందర్ రెడ్డి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఎల్కపెల్లి రవీందర్,గ్రామ శాఖ అధ్యక్షులు గోనెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సర్జన ఎల్లయ్య, పూదరి ప్రభాకర్,రైతు కమిటీ మెంబెర్ వేముల రాజయ్య, యూత్ నాయకులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



నవతెలంగాణ - హుజురాబాద్ : ఇటీవల మరణించిన నల్ల మొండ య్య కుటుంబ సభ్యులకు వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.22,200 ఆర్థిక సాయం, బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ బండ శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, ముక్క రమేష్, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్ పాల్గొన్నారు.

మండలాన్ని తెచ్చి అభివృద్ధి చేశా..



నవతెలంగాణ - గన్నేరువరం: మండల కేంద్రంలో ప్రజా ఆశీర్వాద సభ సర్పంచ్ పుల్లెల లక్ష్మి లక్ష్మణ్, మండల పార్టీ అధ్యక్షుడు గంప వెంకన్న అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన పథకం కింద రూ 1 కోటి 25 లక్షల నిధులతో సీసీ రోడ్లు వేశానని రాష్ట్ర ప్రణాళిక సంఘము ఉపాధ్యక్షులు బొయిని పల్లి వినోద్ కుమార్ అన్నారు. మండలంలో. అందరికీ దళితబంధు రూ.10లక్షలు, రూ.17కోట్లతో దవాఖాన కట్టిస్తామన్నారు. డబుల్ రోడ్డు మూడు రోజులలో పని చేస్తామన్నారు.

నన్ను అడిగేది ఎవరు..?

- దసరా మామూలు ఇవ్వలేదని మటన్ షాప్ మూసి వేయించిన వైనం
- జమ్మికుంట మున్సిపల్‌లో ఓ ఔవుట్ సోర్స్ ఉద్యోగి తీరు ఇది



మటన్, ఇతర సామాగ్రిని తీసుకెళ్తున్న మున్సిపల్ సిబ్బంది

నవతెలంగాణ - జమ్మికుంట

దసరా మామూలు ఇవ్వలేదని మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తున్న ఓ ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగి మటన్ షాపును మూసి వేయించిన ఘటన జమ్మికుంట పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితుడు మహమ్మద్ షాబుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణంలో మూడేండ్లుగా మున్సిపాలిటీ కార్యాలయంలో అనుమతి పొంది మటన్ షాప్‌ను నిర్వహిస్తున్నానని, అయినప్పటికీ జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగి సదానందం దసరా పండుగ సందర్భంగా మామూలు ఇవ్వాలని కోరగా, నేను నిరుపేద కుటుంబానికి చెందిన వాడనని, పని చేసుకుంటేనే బతికే కుటుంబం మాది అని బతిమిలాడినా కూడా వినకుండా మామూలు ఇవ్వకుంటే షాపు ఎలా నడుపుతావో చూస్తానని పలుమార్లు బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలో కూడా మూడుసార్లు మామూలు ఇవ్వకుంటే వచ్చి షాపును మూసేసి కస్టమర్ల ముందు ఇబ్బంది పెట్టాడని చెప్పాడు. ఆదివారం షాపునకు గిరాకీ ఎక్కువగా ఉంటుందని రెండు మేకలు కోశానని తెలిపారు. సదానందం మున్సిపాలిటీ సిబ్బందిని తీసుకువచ్చి, అన్ని అనుమతులు ఉన్నా మేకలకు వెటర్నరీ డాక్టర్ ధ్రువీకరణ చేసినప్పటికీ కూడా, అనుమతులు లేవని బెదిరిస్తూ మటన్ షాపులోని సామాగ్రిని, కోసిన రెండు మేకలను మున్సిపాలిటీ వాహనంలో తీసుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశాడు. మున్సిపాలిటీ అనుమతికి సంబంధించిన డబ్బులు చెల్లించిన ప్రతిసారి రూ.5వేలు తీసుకుంటూ, రూ.1000మాత్రమే రసీదు ఇస్తున్నాడని తెలిపారు. ఈ విషయమై మున్సిపాలిటీ ఆఫీస్‌కు వెళ్లగా మీ షాప్ లైసెన్స్ సరిగా లేదని, మీ సేవాలో మళ్లీ అప్లై చేసుకొని కొత్త లైసెన్స్ పొందాలని బెదిరిస్తూ మామూలు తీసుకునేవాడన్నారు. అంతేకాకుండా ప్రతి నెలా రూ.2వేలు మామూలు ఇస్తేనే, నీ షాపు నడపనిస్తానని లేకుంటే మూసివేస్తానని, నీ దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరించేవాడని వాపోయాడు. అధికారులు దీనిపై స్పందించి తన కుటుంబాన్ని పోషించే మటన్ షాపును నడుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. షాపు మూసివేసిన సదానందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని షాబుద్దీన్ డిమాండ్ చేశాడు. ఇదిలా ఉండగా వీధి వ్యాపారులపై తన జులుం చూపించడం సదానందంకు నిత్య కృత్యమే. తన మాటే శాసనం అనే రీతిన సదానందం వ్యవహరిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు కానీ పాలకవర్గం కానీ అతనిపై తగు చర్యలు తీసుకునేందుకు దృష్టి సారించకపోవడం గమనార్హం. ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి జమ్మికుంట మున్సిపాలిటీలో తనకు ఎదురు లేదనే రీతిన వ్యవహరించడం చూస్తుంటే ఏ స్థాయిలో అతనికి పలుకుబడి ఉందో ఇట్టే అర్థమవుతుంది. మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ పాలకవర్గం, కమిషనర్ చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

శరత్ మాక్సివిజన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్ష



నవతెలంగాణ-భగత్‌నగర్ : కరీంనగర్ కూరగాయల మార్కెట్ సమీపంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం 200 మంది పరీక్షలు చేపించుకున్నట్టు ఆస్పత్రి మేనేజర్ విజయ్ తెలిపారు. అవసరమైన వారికి ఆపరేషన్ కోసం రెఫర్ చేసినట్టు చెప్పారు. శిబిరంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొంది.



నేను అందరి వాడిని ప్రజలే నా బలం.. బలగం

- అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తా..
- అవకాశమివ్వండి వేములవాడ ప్రజల రుణం తీర్చుకుంటా..
- ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వస్తున్నాం..
- నవతెలంగాణతో బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ముఖాముఖి

"ప్రజలే మా బలం.. మా బలగం.. నేను అందరివాడిని అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తానని, నిస్వార్థ సేవతో నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తానని, ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల మనసును పదిలంగా భద్రపరచుకుంటానంటు బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు చెప్పారు. కేసీఆర్, కేటీఆర్ మార్గదర్శకంలో తనను నమ్మి టికెట్టు కేటాయించిన సీఎం కేసీఆర్, కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల పోరులో తనదైన శైలిలో ప్రచారంలో దూసుకెళుతూ అభివృద్ధి.. సంక్షేమమే తన అభిమతం అంటూ ప్రజల అభిమానాన్ని, మద్దతును చూరగొంటున్న లక్ష్మినరసింహారావు ప్రజల వెంటనే ఉండి రుణం తీర్చుకుంటాని నవతెలంగాణకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

- నవతెలంగాణ, వేములవాడ



నవతెలంగాణ : ఎన్నికల ప్రచారం ఎలా ఉంది, ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తోంది..?

చల్మెడ : ప్రజల నుంచి బ్రహ్మాండంగా స్పందన వస్తున్నది. ప్రచారం ఊపందుకుంది. ఇంకా ఎన్నికల ప్రచారానికి 30రోజుల సమయముంది. కథలాపూర్, మేడిపల్లి, కొనరావుపేట, చందుర్తి, రుద్రంగి, వేములవాడనే కాదు ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన 72వేల మందికి రైతుబంధు, 60 వేల మందికి ఆసరా పింఛన్లు షాదీ ముబారక్.. ఇలా ప్రతి ప్రభుత్వ పథకం ప్రజల్లో హత్తుకుపోయింది. దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. సంక్షేమ పథకాలు ప్రజలకు ఫలితం దక్కుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం నీళ్లు, 24 గంటల కరెంటు మిడ్ మానేరు, మలకపేట రిజర్వాయర్లో పుష్కలమైన నీళ్ల సస్యశ్యామలంగా పంటలు పండుతున్నాయి. రైతు కళ్లల్లో ఆనందం చూస్తున్నాం. ఇప్పటికే రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలు ఇచ్చాం. ఇంకో లక్ష ఉద్యోగాలు అధికారంలోకి రాగానే ఇవ్వబోతున్నాం. కేటీఆర్ నాయకత్వంలో ప్రతి పౌరుడికి బీఆర్ఎస్ అంటే ఓ నమ్మకం..

నవతెలంగాణ : మీరు గెలిచాక వేములవాడ అభివృద్ధి ఉండనుంది.?

చల్మెడ : వేములవాడను వేములవాడ ప్రజలు ఊహించని రీతిలో పక్కా ప్రణాళికతో వేములవాడ దేవాలయ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి జరుగుతుంది. ఇక్కడ చాలామంది చాలా విధాలుగా అనుకుంటారు. ఇది చేయలేదు.. అది చేయలేదు.. ఏటా వంద కోట్లు తేలేదు అంటుంటారు. కానీ ఒక మాస్టర్ ప్లాన్ స్థానిక శాసనసభ్యులు రమేష్ బాబు వీటీడీఏ ద్వారా బ్లూ ప్రింట్ తయారు చేసి ఉంచారు. త్వరలో ఇంప్లిమెంట్ చేసి(వీటీడీఏ) ద్వారా వేములవాడ దేవాలయం అభివృద్ధి, పట్టణ అభివృద్ధికి సీఎం కేసీఆర్, కేటీఆర్ ఒక ప్రణాళికలో ఉన్నారు. ఆగమ శాస్త్రం, శృంగేరి పీఠాధిపతుల సూచన మేరకు పనులను త్వరలోనే ప్రారంభం అవుతాయి.

నవతెలంగాణ : వైద్య సేవా రంగం ద్వారా నియోజకవర్గ ప్రజలకు వైద్య సదుపాయం ఎలా కల్పించబోతున్నారు.?

చల్మెడ : 20 సంవత్సరాల కాలంగా సేవలు చేస్తున్నాం. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అందరికీ వైద్య సేవలు అందిస్తూనే ఉన్నాం. వైద్య కళాశాల ఏర్పాటు చేసింది పేద ప్రజలకు సంక్షేమం కోసం ఆరోగ్యపరంగా మంచిగా ఉండాలి ఆర్థిక ఇబ్బందులు పడే వారికి 20ఏళ్లగా సేవలందిస్తున్నాం. చెప్పుకుంటే వచ్చేది కాదు, నటిస్తే కనిపించేది కాదు వేములవాడ ఎమ్మెల్యేగా ఎన్నుకున్నట్లయితే ప్రతి ఇంటా ఆరోగ్యంగా ఉండే విధంగా తప్పకుండా చూస్తాం..

నవతెలంగాణ : సంక్షేమ పథకాలు ఫలాలు అందినప్పటికీ అర్బన్ మండలం మిడ్ మానేర్ ముప్పు నిర్వాసితులకు ఏమి చేస్తారు..?

చల్మెడ : ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లోని మిడ్ మానేర్ ముప్పు నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం చేస్తాం. ఆలస్యం అయ్యింది వాస్తవమే. నిర్వాసితుల త్యాగం చాలా గొప్పది ఇప్పటివరకు నా దృష్టికి చాలా సమస్యలు వచ్చాయి. వాటిని తప్పకుండా పరిష్కరించి తీరుతా. స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబు సైతం చాలా సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేశారు. చిన్నచిన్న సమస్యలు ఉన్నాయి. కొన్ని టెక్నికల్, పేపర్ వర్క్ ఉండిపోయింది. గ్రామస్తులను, అధికారులను సమన్వయం చేసి సమస్యను పరిష్కరిస్తాం.

నవతెలంగాణ : కాంగ్రెస్ అభ్యర్థి లోకల్, నాన్ లోకల్ అని ప్రచారం చేస్తున్నారు.. నాలుగు సార్లు ఓడిపోయినా అనే సెంటిమెంట్ ఉంది. దీనిపై మీరేమంటారు..?

చల్మెడ : లోకల్ అంటే వారిని ప్రశ్నించాలి.. ఎక్కడికెళ్లి దుబాయ్, సౌదీ, మస్కట్, ముంబాయి పోయిన వాళ్లు ఉన్నారు. బతుకుతెరువు కోసం పోయినవాళ్లు, ఉపాధి కోసం పోయింద్రు.. నాన్ లోకల్ అవుతారా.. మా ఊరు మలకపేట గ్రామం అక్కడ ఇల్లు ఉంది. వ్యవసాయ ఉంది. నా గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకున్న. నిన్న ఇవ్వాలా ఎన్నికల కోసం అభివృద్ధి చేసుకోలేదు. ఆరేడు సంవత్సరాల కింద కేవీ రామచంద్ర ద్వారా ఫండ్స్ తెచ్చి 75లక్షలతో సీసీ రోడ్లు, మురికి కాలువలు అభివృద్ధి చేశా, 13 సంవత్సరాల కిందట భవనం కట్టి ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశా. 15సంవత్సర క్రితం మహిళా సంఘం భవనం కావాలంటే అప్పటి కలెక్టర్‌తో మాట్లాడి కలెక్టర్ సహకారంతో ప్రభుత్వం రెండు లక్షలు, మరో రెండు లక్షలు వెచ్చించి భవనాన్ని నిర్మించాం. ఇవన్నీ రాజకీయం కోసం కాదు ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో మల్కాపేటలో రెండు కోట్లతో బడి ఏర్పాటుచేసి పిల్లలకు విద్యనందిస్తున్నాం. నాన్నగారు డబ్బులు పెట్టి రూ. 5,6 కోట్లతో రామ్ మందిరం నిర్మిస్తున్నా. అయితే ఇవన్నీ రాజకీయం కోసం అని ప్రశ్నిస్తున్న..? కాంగ్రెస్ నాయకుడు లోకలే కదా.. మరి ఆయన ఏం చేశాడో చెప్పాలి. ఆయనది రామారావు పల్లె. అక్కడి నుంచి రుద్రంగి వెళ్లి అక్కడి నుంచి వేములవాడకు వచ్చి చేరాడు. షార్ట్ రూట్లో ఇక్కడే తిరుగుతున్నారు. నేనిక్కడికెళ్ళిపోయి కరీంనగర్, హైదరాబాద్, బెంగుళూరులో చదువుకున్న తిరిగి వచ్చి ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశా. దీని లోకల్ నాన్ లోకల్ చేసుడు ఏందంట. ప్రజలకు సేవ చేస్తున్నమా లేదా అది కదా. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినావ్. ప్రజా తీర్పు అది ఓ క్వాలిఫికేషన్ కాదు కదా, మీ పార్టీ ఏం చేస్తుంది? నా పార్టీ ఏం చేస్తుంది సంక్షేమ పథకాలు ప్రజలు ఎంతవరకు లబ్ధి చెందారు..? అనేది ప్రజలు చూస్తారు. ఇద్దరం ప్రజల సేవ చేయడానికి వచ్చాం. అది చూడాలి కానీ నాపైన చెప్పడానికి ఏమీ లేకపోవడం వల్ల లోకల్ నాన్ లోకల్ అని తెరపైకి తెచ్చారు.

నవతెలంగాణ : కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు కాపీ చేశారని చాలా ఆరోపిస్తున్నారు. దీనిపై మీరు ఏమంటారు..?

చల్మెడ : వాళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60ఏండ్లు పాలించింది. 11 సార్లు గెలుపొందారు. దేశంలో, రాష్ట్రంలో ఎక్కడైనా రైతుబంధు ఇచ్చారా, తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను అధికారంలో ఉన్న ఇతర రాష్ట్రాలలో పథకాలు ఇస్తున్నారా.? 24 గంటల కరెంటు ఎప్పుడైనా ఇచ్చారా వాళ్ళ ప్రభుత్వ హయాంలో రాత్రిపూట కరెంటు మోటార్ల కాడ కావలి ఉండాల్సి ఉండేది. వరి ధాన్యం కోశాక రాత్రి పగలు కావాలి కాపు కాయాల్సి వచ్చేది. కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక ఏ రైతన్న రాత్రిపూట మోటార్ల వద్దకు గానీ, కల్లాల వద్దకు కావలి వెళ్తున్నాడా..? ప్రజలు ఆలోచించాలి. పొలాల నుండి ధాన్యం వచ్చిన వెంటనే నేరుగా కొనుగోలు జరుగుతున్నాయి. నీళ్లకు కరెంటుకు ఈ ప్రభుత్వంలో ఇబ్బంది లేదు. ఈ మధ్యనే ఉత్తంకుమార్ రెడ్డి రైతుబంధు వేస్ట్ అని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు పదివేల రూపాయలు ఎట్లా పెడితిరి. కాంగ్రెస్ నాయకులు మాటలకు నిలకడ ఉండదు, వారికిలో వారికే సమన్వయ లోపం మేనిఫెస్టో పెట్టి ఎలా అమలు చేస్తారు.

నవతెలంగాణ : వేములవాడలో గత ఎన్నికల్లో త్రిముఖ పోరు లేదు. ఈసారి త్రిముక పోరు ఉంటుంది. మీ ప్రత్యర్థి ఎవరు.?

చల్మెడ : బీఆర్ఎస్‌కు నాకు మంచి మైలేజ్, మెజారిటీ పెరుగుతుంది. నాకు ప్రత్యర్థి ఎవరూ లేరు. నేను ప్రజల్లో ఉంటా. ప్రజలతో కొట్లాడుతా, ఓటు వేయించుకుంటా. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పోటీ చేయవచ్చు. ప్రజాక్షేత్రంలో పోతున్న ప్రజలకు అప్పీలు చేస్తా. వాళ్లకు నేను ఏమి చేస్తా అని చెప్పి నాకు ఓటు వేయించుకుంటా. ప్రజలే న్యాయ నిర్ణయితలు. ఎవరికి ఓటు వేయాలో వారే నిర్ణయించుకుంటారు.

నవతెలంగాణ : వేములవాడ చుట్టూ బైపాస్ రోడ్లు బాగున్నాయి. వేములవాడ మెయిన్ రోడ్డు అభివృద్ధి నోచుకోవడం లేదు.

చల్మెడ : అన్ని డెవలప్ అవుతాయి. ప్రజలు ఊహించని రీతిలో ఒక మూడు సంవత్సరాలు వ్యవధిలో మార్చబోతున్నాం. వ్యక్తిగతంగా మీకు చెప్తున్నాను నేను ఒక ప్రణాళికతో వచ్చాను. ఆ ప్రణాళిక అమల్లో పెడతా.. ఆది శ్రీనివాస్ కాంగ్రెస్‌లో రాజశేఖర్‌రెడ్డి హాయంలో ఏం చేశారో చెప్పాలి. వ్యక్తిగతంగా వేములవాడకు కాంట్రిబ్యూషన్ ఏది? రుద్రంగిలో ఆయన కాంట్రిబ్యూషన్ ఏది? రామారావు పల్లెలో కాంట్రిబ్యూషన్ ఏది? ఒకసారి చెప్పండి నా ఊరిలో నేను నా ప్రజలకు ఏం చేశానో నేను చెబుతా.

బతకడానికి కరీంనగర్ పోయిన నేను ఆకలితో లేను, ప్రజల మీద పడేది లేదు. ఆయన ఆకలితో ఉన్నాడు. ఎవరైనా వ్యక్తిగతంగా పోవద్దు వ్యక్తిగత పోవడం తప్పు. నా మీద ఎలాంటి ఎలిగేషన్స్ లేవు. నాది తెరిచిన పుస్తకం. ఇద్దరం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాం ప్రజలకు ఏం చేస్తాం అనేదే చెప్పాలి. నేను ఏమైనా క్రిమినల్ అయితే చెప్పు ఏదైనా అక్రమంగా సంపాదిస్తే చూపు, నేను ఒప్పుకుంటా. నామీద ఏమి లేదు కనుకనే నేను లోకల్ నాన్లోకల్ అని తీసుకువస్తున్నారు. నాపై నిందలు వేస్తున్నారు. అయినా ఆయన నా శత్రువు కాదు నా మిత్రుడే. ఇద్దరం రాజకీయ వేదికలను పంచుకున్నాం. నాకు శక్తి ఉంది నమ్మకం ఉంది. ప్రజలకు సేవ చేయాలనే ముందుకు వస్తున్నా. ప్రజలు ఆదరిస్తారు.. నన్ను గెలిపిస్తారని ధీమాతో ఉన్నాను. నేను అందరి వాడిని అందుబాటులో ఉంటా అభివృద్ధి చేస్తా..



ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-మల్లాపూర్:

నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పై డబల్ బెడ్ రూమ్ దళిత బంధు పై కమిషన్ తీసుకున్నారంటూ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అనుచిత వ్యాఖ్యలు పాల్పడితే సహించేదేలేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు. మండల మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. నిజామాబాద్ ఎంపీ గతంలో పసుపు బోర్డు అని బాండ్ పేపర్ రాసిచ్చి కోరుట్ల నియోజకవర్గ రైతులను మోసం చేశారని అన్నారు. ఎంపీగా గెలిచిన అనం తరం నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారు అని ప్రశ్నించారు. గతంలో చక్కెర కర్మాగారాన్ని సొంత నిధులతో ప్రారంభిస్తానని మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని అన్నారు. ఎంపీ అరవింద్ ఎన్ని మాటలు చెప్పిన నియోజకవర్గ ప్రజలు నమ్మరని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ భారీ మెజారిటీతో గెలు స్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సంధిరెడ్డి శ్రీనివాస్, దేవ మల్లయ్య, దిలీప్, సురేష్, ఆదిరెడ్డి, రాజేష్, తదితులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు



పథకాలను వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గడపగడప కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండలంలోని తొంబర్రావ్‌పేట్ గ్రామం లో వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు మద్దతుగా మేడిపల్లి మండల అధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో 6గ్యారెంటీ హామీలను గడపగడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సోషల్ మీడియా ఇన్‌చార్జి సాయిని గంగారెడ్డి, గ్రామ శాఖ మామిడి శేఖర్‌రెడ్డి , మ్యాదరి రాజన్న,బద్దం రాజేందర్‌రెడ్డి,రాజారాం, పిల్లి మహేష్, దుబ్బాల రమేష్, శ్రీపతి దామోదర్, కట్లకుంట గంగాధర్, గడ్డం జెలెం దేర్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మాధం వినోద్ మర్రిపెల్లి స్వామిగౌడ్, మ్యాదరి లాజర్ భాయ్,మార్గం నర్సారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండల కేంద్రంలో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర సింహారావుకు మద్దతుగా గడప గడపకు బీఆర్ఎస్ ఎంపీటీసీ మకిలిదాసు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దేశవేణి కృష్ణ, యువకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు గాయాలు

నవతెలంగాణ-మల్లాపూర్:

మండల కేంద్రంలో దుర్గమ్మ ఆలయం వద్ద బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు ఇల్లందుల వేణుగోపాలచారికి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయా లయ్యాయి. ఆదివారం సిరిపూర్ గ్రామంలో జరిగిన బూత్ సాయి సమావేశానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మండల కేంద్రంలోని మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి పడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు సురభి నవీన్, ఇతర నాయకులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరు కుని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.



నవంబర్ 4న తెలంగాణ ప్రజాగర్జన



మాట్లాడుతున్న అంబేద్కర్ సంఘం నాయకులు

నవతెలంగాణ -ఎండపల్లి

కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం లో నవంబర్ 4న తెలంగాణ ప్రజాగర్జన సభ నిర్వహించనున్నట్టు మండలంలోని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు చొప్పదండి లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేటర్లకు కొమ్ము కాస్తు పేదలను దోపిడీ చేస్తోందని మండిపడ్డారు. 33 శాతం మహిళలు రిజర్వేషన్లు ప్రకటించిన మోడీ, కులాల వారీగా వాటా ఎందుకు తెచ్చడం లేదని ప్రశ్నించారు. దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, దేశం నుంచి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ను తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపా ధ్యక్షుడు మంతెన లక్ష్మణ్, నియోజకవర్గ అధ్యక్షుడు దూడ భూమయ్య నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బోయిన మధు, జిల్లా నాయకుడు వర్ధపురం రవి, సీనియర్ నాయకుడు చిలుక అనిల్, గుడిసెల పేట గ్రామశాఖ అధ్యక్షుడు గజ్జల రాజయ్య పాల్గొన్నారు.

గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి



నూతన అధ్యక్షుడి సన్మానిస్తున్న రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ -రాయికల్

గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా గౌడ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అధ్యక్షుడు దుర్గపు రవీందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలో గోపా మండల సమావేశం నిర్వహించి 'గౌడ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్' మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా బత్తిని నిరంజన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పోతు గంటి సురేష్ గౌడ్, కోశాధికారిగా గుగ్గిల్ల రాము, ఉపాధ్యక్షుడిగా ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్, కైరం రమణ, కార్య నిర్వహణ కార్యదర్శిగా కైరం సత్తయ్య గౌడ్, సంయుక్త కార్యదర్శి గా పెగ్గర్ల నర్సయ్య, కార్యవర్గ సభ్యులుగా కొత్తకొండ నందయ్య,మొసరపు సంతోష్, సుధవేని నాగరాజు, రాజేందర్ ఎన్నిక య్యారు. వారికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అమరగని శ్రీనివాస్‌గౌడ్, బత్తిని సత్యనారాయణగౌడ్, జిల్లా నాయకులు అంబటి రాజయ్య, దుర్గాపు శ్రీనివాస్ గౌడ్, పొన్నం రమేష్‌గౌడ్, తిరుమల సదాశివ, భూమేష్‌గౌడ్, మండల నాయకులు ముంజ ధర్మపురి, ప్రణీత్ రాము, ప్రణీత్, సంతోష్, శ్రీధర్, శివ,హరీష్, నర్సయ్య, నాగరాజు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ బండ కిషన్ రెడ్డి

ధాన్యం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయాలి

రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ బండ కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-కొత్తపల్లి

ధాన్యం కొనుగోలు సెంటర్లు తొందరగా ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా స్థలాన్ని కూడా చూపించాలని రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ బండ కిషన్‌రెడ్డి కోరారు. ఆదివారం కొత్తపల్లి పట్టణ కేంద్రంలో మన ఆదర్శ రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ బండ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల దృష్ట్యా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వెంటనే కొనుగోలు సెంటర్లు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం కో-కన్వీనర్, నాయకులు చిట్కూరి శ్రీనివాస్, డైరెక్టర్లు ఉమ్మెంతల లక్ష్మారెడ్డి, పుల్ల శ్రీకాంత్, చిగుళ్ల అశోక్, కూకట్ల మల్లేశం తది తరులు పాల్గొన్నారు.

శ్రీ అక్షయ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రచారం చేస్తున్న రజిత, నాయకులు

నవతెలంగాణ-కరీంనగర్

శ్రీఅక్షయ స్వచ్ఛంద సేవ సంస్థ (ఎన్జీఓ) ఆధ్వర్యంలో రాఘవేంద్ర నగర్ చౌరస్తా వద్ద ఆదివారం నిర్వహించారు. దాత కొమ్ము మల్లేశం సతీమణి కీ॥శే॥కొమ్ము కమల జ్ఞాపకార్థం అన్నదానం చేశారు. సుమారు 300 మంది వరకు భోజన సదుపాయం కల్పించారు. ప్రతి ఆదివారం కమాన్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సభ్యులు కట్ల వేణుగోపాల్, గుజ్జ మణి, తోట సుధీర్, సుధీర్ రాజ్, అడిచర్ల శ్రీనివాస్, మూడగొని హరికృష్ణగౌడ్, రామ్‌రెడ్డి, రాఘవ, పోరండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సభ్యులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు గ్రామంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం కరపత్రాలు ఆవిష్కరించారు. స్థానిక నాయకులతో కలిసి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్ రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. గోదూరు గ్రామంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి రెబ్బస్ రాజశేఖర్ యాదవ్, గ్రామ సర్పంచ్ సోమ ప్రభా కర్, లయన్స్ క్లబ్ సభ్యులు గూడూరి శ్రీకాంత్, నాయకులు జాజాల జగన్‌రావ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బురం సంజీవ్, నల్ల గోపి పాల్గొన్నారు.

మత్స్యకారులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత

నవతెలంగాణ -జగిత్యాలటౌన్

జగిత్యాల మున్సిపాలిటీలోని 23, 24వ వార్డులకు చెందిన నాయకులు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని వాణినగర్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగిత్యాల లేబర్ యూనియన్ అధ్యక్షుడు ఆరుమూల ధర్మయ్య, ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆరెల్లి శ్రీను, గంగపుత్ర సంఘ నాయకులు గుమ్ముల శంకర్, ఆరుముళ్ళ నారాయణ, యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. మత్స్య కార్మికులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మత్స్య కార్మికులు ప్రధానంగా గంగ పుత్రులు, గంగపుత్రులు లేని గ్రామాలలో ముదిరాజులు, ఏ గ్రామమైన ఆ గ్రామ చెరువు ప్రభుత్వానికి ఏ రకమైన అధికారం లేకుండా కేవలం స్థానికంగా ఉన్నటువంటి మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి మాత్రమే అధికారం అప్పగించడం జరిగిందన్నారు. ఏ గ్రామంలో ఏ పట్టణంలో వేలం పద్ధతి లేకుండా మత్స్య కార్మిక సహకార సంఘానికి హక్కు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్య కర్తలు సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వారి వెంట నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

నవతెలంగాణ-మల్లాపూర్:

మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో ఇద్దరు వ్యక్తుల అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని స్పెషల్ బ్రాంచ్ అధికారులు పట్టుకున్నట్టుకున్నారు. ఇద్దరు వద్ద 71 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఇరువురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. గ్రామాలలో అక్రమంగా మద్యాన్ని అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈయన వెంట సిబ్బంది ఉన్నారు.

చింతకుంటలో ప్రచారం



నవతెలంగాణ-కొత్తపల్లి

కొత్తపల్లి మండలంలోని చింతకుంట గ్రామంలో మంత్రి గంగుల కమలాకర్ అన్న సతీమణి రజితతో ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, జెడ్పీటీసీ పిట్టల కరుణా రవీందర్, సర్పంచ్ మంజుల సమ్మయ్య, ఎంపీ టీసీలు శారదా లక్ష్మీనారాయణ, తిరుపతి నాయక్, గ్రామ అధ్యక్షుడు సతీష్, నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటింటికీ తిరుగుతూ పార్టీ చేసిన సంక్షేమ పథకాలను వివరించారు.